www.kalamjyothi.com
కలంజ్యోతి
రేపటి కోసం
మంగళవారం
03 జూన్ 2025

విలేఖరులు కావలెను
కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు
జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను.
తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు..
సమకాలీన రాజకీయాలు, సామాజిక
అంశాలపై అవగాహన ఉండి..
రియగల వారికి 'కలంజ్యోతి'
సాదర స్వాగతం పలుకుతోంది.


సెల్ : 9494 009 003



- పదేళ్లలో నిర్లక్ష్యాన్ని చక్కదిద్దుతున్నాం
- ప్రజల అజెండానేను అమలు చేయడమే లక్ష్యం
- రైతులకు రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేశాం
- మహిళలకు క్యూఆర్ కోడ్.. ఉచితంగా వైద్య పరీక్షలు

**కలంజ్యోతి, హైదరాబాద్ :** రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్ల పాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

**మహిళలకు క్యూఆర్ కోడ్.. ఉచితంగా వైద్య పరీక్షలు..**

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మహిళలు మూలస్తంభాలు, కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. వారికి రూ.21వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని తెలిపారు. పాఠశాలల నిర్వహణ మహిళలకే అప్పగించాం. రుణాలిచ్చి బస్సులు కొనుగోలు చేయించాం. మహిళా సంఘాల బస్సులను ఆర్టీసీకి అద్దెకు తీసుకుని వాళ్లకి ఆదాయం కల్పిస్తున్నాం. క్యూఆర్ కోడ్ కార్డు ఇచ్చి మహిళలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయించే పథకాన్ని తీసుకొస్తామని ప్రకటించారు.

# అగ్రభాగాన తెలంగాణ

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**ఏడాదిలోపే రుణమాఫీ చేశాం..**

రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రూ.2లక్షల లోపు రుణాలను మాఫీ చేశామని తెలిపారు. ఆ పథకం కింద రైతుల ఖాతాల్లో రూ.26 వేల కోట్లు జమ చేశామని, సన్న వడ్లు పండించిన రైతులకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దాని వల్ల రాష్ట్రంలో సన్న వడ్ల సాగు గణనీయంగా పెరిగిందని తెలిపారు. రూ.2.75 లక్షల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం ఉత్పత్తి అవుతున్నదన్నారు. రైతుల భూములపై వివాదాలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం. అందుకే భూభారతి తీసుకొస్తున్నాం.

**ఉద్యోగాల్లో అగ్రస్థానం..**

'ఉద్యోగ నియామకాల్లో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ వారి విశ్వాసాన్ని పొందాం. సివిల్ కు ఎంపికైన వారికి ప్రోత్సాహకంగా రూ.లక్ష అందజేస్తున్నాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. గురుకుల విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో ఉండాలనేది మా ప్రభుత్వ ఉద్దేశం. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. రూ.200 కోట్లతో ఆయా చోట్ల భవన నిర్మాణాలు చేపట్టాం. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాన్ని ప్రక్షాళన చేశాం. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచాం.. ఉస్మానియా ఆస్పత్రికి పూర్వవైభవం తీసుకొస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10లక్షలకు పెంచాం. వందేళ్లలో జరగని కులగణను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది' అని సీఎం వివరించారు.

**9 మంది ఉద్యమకారులకు నగదు బహుమతి..**

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తొమ్మిది మందికి రూ.కోటి నగదును సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. ఉద్యమ సమయంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు సాహితీవేత్తలకు నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో సీఎం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎక్కా యాదగిరిరావు, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, పాశం యాదగిరికి నగదు పురస్కారాన్ని అందించారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి తరపున వారి కుటుంబసభ్యులు అందుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరపున ఆయన కుమార్తె పురస్కారాన్ని స్వీకరించారు.



## పాత్రికేయుడికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన ముత్యం రాజు ఓ ప్రముఖ పత్రికలో రిపోర్టర్ గా సేవలంది స్తున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ పలువురు నాయకులతో కలిసి రాజు సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వీరన్ననాయక్, నాయకులు బోనగిరి సారయ్య, బాదావత్ వీరు, బాదావత్ పెద్ద వీరు, ముత్యం భద్రయ్య, బాదావత్ బాలునాయక్, పూల్ సింగ్, ఆకుల అశోక్, బోనగిరి నర్సయ్య, తేజవత్ భద్రు, ఒంటరి అశోక్, కరెడ్ల శివ, షేక్ ఫయాజ్, బాదావత్ సురేష్, ఇస్లావత్ సేవియనాయక్, లావుడ్యా నవీన్, పడిదం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ యాదగిరికి సేవ అవార్డు




**కలంజ్యోతి, నర్సాపూర్ :** నర్సాపూర్ నియోజకవర్గంలో హత్నూర మండ లం లోకాసాల గ్రామానికి చెందిన యాదగిరి పోలీస్ శాఖలో గత 35 సంవత్సరాలు విశేష సేవలు అందించి రాష్ట్ర అవతరణ దినోత్సవం సంద ర్భంగా జిల్లా ఉత్తమ సేవా అవార్డుకు ఎంపిక య్యారు. జిల్లా నుండి నలు గురు పోలీస్ శాఖ చెందిన ఉద్యోగులను ఎంపిక చేయగా అందులో హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన యాదగిరి ఉత్తమ సేవా అవార్డును జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా అందుకున్నారు. 1992 లో కానిస్టేబుల్ పోలీస్ శాఖలో చేరారు. 2015లో హెడ్ కానిస్టేబుల్ గా ప్రధోన్నతి పొందారు. 2023లో ఏఎస్ఐగా పదోన్నత పొందారు ప్రస్తుతం జిల్లా కేంద్రం సంగారెడ్డి లోని స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సొంత గ్రామం అయినా కాసాలలో ఆయన తండ్రి పేరుతో సామాజిక సేవ కార్యక్రమాలుచేపడుతున్నాడని వారు తెలిపారు.



## బస్సు షెల్టర్ నిర్మాణానికి భూమిపూజ

**కలంజ్యోతి, మల్యాల :** మండలం కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ వద్ద సోమ వారం బస్సు షెల్టర్ నిర్మాణానికి భూమి పూజచేశారు. నిత్యం వందలాది ప్రయాణికులు బస్సుల కోసం వేచి చూస్తుంటారు. వర్షాకాలం, ఎండాకాలం ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన పీఏసీఎస్ చైర్మన్ రామ్ లింగారెడ్డి సొంత ఖర్చులతో బస్ షెల్టర్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, దొంగ ఆనందరెడ్డి, కొక్కుల నాగభూషణం, తాటిపాముల జగదీశ్వర్, కాటిపల్లి శ్రీనివాస్, రామగిరి మురళి, తాళ్ల హరినాథ్, కొండబత్తిని అనిల్ కుమార్, కొక్కుల రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.




# రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

- తిష్ట వేసిన పారిశుధ్యం
- గుండంలోనూ దుర్వాసన!
- సౌకర్యాల లేమిపై ఆగ్రహం
- కోడె మొక్కు చెల్లింపులోనూ ఇబ్బందులుల



**కలంజ్యోతి, వేములవాడ :** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం సోమవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్నీ సందడిగా కనిపించాయి. వేకువ జాముననే భక్తులు ధర్మగుండంలో స్నానాలు చేశారు. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించారు. ఆ తర్వాత క్యూలైన్లలో బారులు తీరి మొక్కులు చెల్లించుకున్నారు. అయితే, దర్శనాలకు దాదాపు 5 గంటల సమయం పట్టిందని పలువురు భక్తులు ఆరోపించారు. గంటల తరబడి క్యూలైన్లలో నిరీక్షించాల్సి వచ్చిందని.. భక్తులకు కనీస వసతులు కల్పించలేదంటూ భక్తులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, త్వరలోనే రాజన్న ఆలయాన్ని మూసివేయనున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఈ క్రమంలో స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. ఆలయ పరిసరాల్లో పారిశుధ్యం తిష్ట వేయడంతో దుర్వాసన వస్తోందని.. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయిందని భక్తులు ఆరోపించారు. అధికారులు భక్తుల కనీస అవసరాలపై దృష్టి సారిస్తే బాగుంటుందని పలువురు భక్తులు సూచించారు. కోడె మొక్కులు చెల్లించుకోవడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మగుండంలో నీరు కొద్దిగా వాసన రావడంతో స్నానం చేద్దామనుకున్నా.. చేయలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా దృష్టి సారించాలని భక్తులు సూచిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో కల్యాణ కట్ట ఎదుట భక్తులకు క్యూ లైన్లో నిలబడ్డ భక్తులకు మంచినీటి వసతి కరువైందని తెలిపారు. ఆలయ పరిసరాల్లో క్యూ లైన్లో భక్తులకు కనీసం మంచినీటి సదుపాయం కల్పించకపోవడంపై మండిపడ్డారు. ఆలయ అధికారులు కేవలం ఆదాయంపై దృష్టి సారిస్తున్నారని, భక్తుల కనీస అవసరాలపై దృష్టి సారిస్తే బాగుంటుందని పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా రాజన్నను సోమవారం ఒకే రోజు 80వేల మందికి పైగా భక్తులు దర్శించుకున్నారు. ఆలయానికి దాదాపు రూ.40 లక్షల ఆదాయం సమకూరిందని అంచనా.



# అన్నిరంగాల్లో తెలంగాణ అగ్రగామి

- విజన్ 2047తో రాష్ట్రాభివృద్ధికి అంకితం
- బాలశక్తి, అమ్మ రక్షిత జిల్లాకే తలమానికం
- రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య




**కలంజ్యోతి, నిర్మల్ :** తెలంగాణా ఆవిర్భవించి పుష్కర కాలం అవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తోందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. విజన్ 2047 తో అభివృద్దే లక్ష్యంగా కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్రం అగ్రభాగాన నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రావతరణ వేడుకల్లో భాగంగా నిర్మల్ లో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా అభివృద్ధి, పారదర్శక స్వపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యత లక్ష్యాలుగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. నిరుపేదలకు సన్న బియ్యం, సామాజిక వర్గీకరణ కోసం ఎస్సీ వర్గీకరణ, ఇందిరమ్మ ఇళ్ళు, మహాలక్ష్మి పథకాలు రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాయని అన్నారు.

**జిల్లాకే తలమానికం అమ్మ రక్షిత, బాల శక్తి**

కాగా నిర్మల్ జిల్లా అధికారులు అమ్మ రక్షిత, బాల శక్తి పథకాలు మాతృ మరణాల నివారణకు, హాస్టల్ విద్యార్థులకు పోషకాహారం అందించాలని సంకల్పించటం పట్ల అభినందనలు తెలిపారు.

**జిల్లా సమగ్రాభివృద్ధికి నిధులు**

స్పెషల్ డెవలప్ మెంట్ నిధుల కింద జిల్లా లోని మూడు నియోజక వర్గాలకు రూ.30 మంజూరయ్యాయని, ఇందులో భాగంగా రూ.27.11 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యాయన్నారు. సి బి ఎఫ్ పథకం కింద రూ.1 కోటి రూపాయలు మంజూరు కాగా , రూ.80 లక్షల విలువైన పనులకు అనుమతులు ఇచ్చామన్నారు.

**పేద కుటుంబాలకు వివాహ ప్రోత్సాహకాలు**

పేద కుటుంబాల్లోని బాలికలకు వివాహం జరిపించేందుకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాల కింద జిల్లాలో 5,387 లబ్ధిదారులకు రూ.53.93 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు.

**రికవరీల్లో రాష్ట్రంలో ప్రథమం**

జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ఇచ్చిన రుణాల రికవరీలో జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ఇందుకు కృషిచేసిన అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు.

**నిర్మల్ ఉత్సవాలతో జిల్లాకే పేరు**

నిర్మల్ జిల్లాలోని చారిత్రిక సాహిత్య కళ విద్య సామాజిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారి గురించి చాటి చెప్పేందుకు నిర్మల్ ఉత్సవాలు నిర్వహించామన్నారు. ఈ ఉత్సవాలతో రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా ప్రతిభ మార్మోగి పోయిందన్నారు.

**క్రీడల్లో విశేష ప్రతిభ**

జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు 4 బంగారు, 8 వెండి, 14 కాంస్య పథకాలు సాధించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## ఆపూర్వ సమ్మేళనం




**కలంజ్యోతి, చెన్నారావుపేట :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ 2006-07 బ్యాచ్ విద్యార్థులు సోమవారం కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు లక్ష్మయ్య, జనార్దన్, శౌరి అసంతిన ను ఘనంగా సన్మానించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సింగారపు సునీల్ కుమార్, వికాస్, రమేష్, ఇమామ్, రాజేష్ స్వామి, గొట్టే రాజేందర్, శ్రావణి, శిరీష, శ్యామల, చైతన్య, అనిత, గద్దల రమ, ఇంద్ర తదితరులున్నారు.



## మల్యాలలో ఆవిర్భావ వేడుకలు

**కలంజ్యోతి, మల్యాల :** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు, వివిధ పార్టీ కార్యాలయంలో నాయకులు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వసంత, ఎంపీడీవో స్వాతి, సీఐ నీలం రవి, ఎస్సై నరేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యాల రామ్ లింగారెడ్డి, దొంగ ఆనందరెడ్డి, బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, దొంగ ఆనందరెడ్డి, శనిగారపు తిరుపతి, వీరబత్తిని ప్రసాద్, తాళ్ల హరినాథ్, కొండబత్తిని అనిల్ కుమార్, బాలే శ్రీనివాస్, కాటుకం వినయ్, కోరుపు వెంకటేష్, అంజిరెడ్డి, జాఫర్, ఇమామ్ , తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టు అంజన్న సన్నిధిలో..

**కలంజ్యోతి, మల్యాల :** శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో టి.శ్రీకాంతరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జితేందర్, వెంకటేశ్వర్లు, చిరంజీవి, స్థానచార్యులు కపిందర్, చిరంజీవి, పవన్, అనిల్, రామకృష్ణ, ఆలయ అధికారులు హరిహరనాథ్, సునీల్ కుమార్, అశోక్ కుమార్, రాజేందర్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.



## నాగారంలో వేడుకలు..

**కలంజ్యోతి, నాగారం :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ను పురస్కరించుకొని నాగారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయలలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో హరి కిషోర్ శర్మ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మారయ్య పంచాయతీరాజ్ కార్యాలయం లో డి ఈ ఈ బాబురావు పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ ఐలయ్య వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో కృష్ణ కాంత్ విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ ఈ మహేంద్ర కుమార్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ హర్షవర్ధన్ పశు వైద్యశాలలో డాక్టర్ రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు.



## బీరప్పస్వామి కామరాతిదేవి
# కల్యాణ మహోత్సవం

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలో మానాల గ్రామంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన బీరప్ప స్వామి కామరాతిదేవి కల్యాణ మహోత్సవానికి చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ హాజరు కాగా ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఆహ్వానం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సుంకె రవిశంకర్ మాట్లాడుతూ శ్రీ బీరప్ప కామరాతి స్వామి అమ్మవార్ల కల్యాణ మహోత్సవాలకి ఆహ్వానం పలికిన గొల్ల కురుమ ఆలయ కమిటీ సోదరులందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పూర్వ కాలం నాటి నుంచి ఇటువంటి ఆచార సంప్రదాయాలు పాటించడం ఎంతో గొప్ప విషయమన్నారు. నేడు ఇటువంటి కార్యక్రమాలు జరపడంలో పల్లెలు పట్టుకొమ్మలుగా నిలుస్తున్నాయని, ఆ స్వామి అమ్మవార్ల దయతో అందరు సుభిక్షంగా అష్టఐశ్వర్యాలతో ఉండాలని ఆ స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షులు తిరుపతి, ఉపాధ్యక్షులు మధు, మాజీ ఉపసర్పంచ్ రాజన్న, శేఖర్, రాకేష్, తిరుపతి, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్ట్
## పిట్టల కుమార్‌కి పరామర్శ


**కలంజ్యోతి, చెన్నారావుపేట :** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పిట్టల కుమార్ కు మాతృమూర్తి పిట్టల విజయ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. ఈ క్రమంలో సోమవారం ఆమె దశదిన కర్మ సందర్భంగా మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, స్థానిక నాయకులు విజయమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం దేవేందర్ మాట్లాడుతూ.. జాతి బిడ్డల కష్టసుఖాలు పాలుపంచుకునేదే మెపా అని, కుమార్ కుటుంబానికి మెపా ఎల్లవేళలా అండదండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మెపా డివిజన్ అధ్యక్షులు కేంద్రాల యాదగిరి, మెపా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, సింగారం రామకృష్ణ, నీరటి రాజు, తాళ్ల రవీందర్, భూసాని స్వామి, కీసరి సాంబరాజు, బొమ్మరబోయిన పరమేశ్వర్, దుగ్గొండి మండల నాయకులు ఒరుగంటి తిరుపతి, జెట్టబోయిన రాజేందర్, నల్లబెల్లి మండల నాయకులు గౌరబోయిన ముఖేష్, నర్సంపేట మెపా నాయకులు పొన్నం రమేష్, పొన్నం కుమారస్వామి, నూనె రంజిత్ పాల్గొన్నారు.

# సోనియమ్మ ఆశీస్సులతో తెలంగాణ

### కొలన్ హన్మంత్ రెడ్డి

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ లోని బహుదూర్ పల్లి చౌరస్తాలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతు ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై పని చేయాలన్నారు. ఈ యువ రాష్ట్రం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, ఆర్థిక మరియు సాంకేతిక అభివృద్ధి తాలూకు శక్తివంతమైన ఆధునిక పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతి, శ్రేయస్సు మార్గంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ జయరామ్, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అవిజే జేమ్స్, బొంగునూరు కిషోర్ రెడ్డి, సక్కడి రంగయ్య, కృష్ణమూర్తి, పరశురామ్ గౌడ్, వేణు కుమార్, కరోల్ల సదానందం, జక్కుల మల్లేష్ యాదవ్, పోలీస్ జీవెందర్ రెడ్డి, బెంబిడి మల్ల రెడ్డి, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, నాగభూషణం, ధర్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఎండి లయక్, గణేష్, పెరిక శివ, పండరి, సంతోష్ ముదిరాజ్, సోమన్న శ్రీధర్ రెడ్డి, ఎండి జాకీర్, బేకు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షురాలు స్వాతి, సుజాత యాదవ్, కార్యకర్తలు భారీ ఎత్తున్న పాల్గొన్నారు.





## నూకపల్లి మోడల్ స్కూల్లో
## పీజీటీ, టీజీటీ టీచర్ పోస్టులకు నోటిఫికేషన్

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని నూకపల్లి మోడల్ స్కూల్ 202526 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులకు (గంటల ప్రాతిపదికన) దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆదిత్య తెలిపారు. ఖాళీల వివరాలు.. పీజీటీ ఇంగ్లీష్ సబ్జెక్టుకు పీజీ విత్ బీఈడీ ఉండాలి. టీజీటీ హిందీ సబ్జెక్టుకు డిగ్రీ, బి.ఎడ్ విత్ టీఈటీ క్వాలిఫై ఉండాలి. ఈ నెల 6 తేదీ మధ్యాహ్నం 1గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంబంధిత అర్హత ధ్రువీకరణ పత్రాలు ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్ లను నూకపల్లి మోడల్ స్కూల్ లో సమర్పించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# చెన్నారావుపేటలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ మండల ఇంచార్జి బాల్నే వెంకన్న జాతీయ జెండను ఎగరవేశారు. ఈ సందర్భంగా బాల్నే మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాలన్న స్ఫూర్తితో గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేసిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగించారని చెప్పారు. ప్రతి ఊరిలో హనుమాన్ ఆలయం ఉన్నట్లే ప్రతి ఇంటికీ కేసీఆర్ పథకాలు అందాయి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పత్తినాయక్, పీఏసీఎస్ చైర్మన్ చింతకంది వంశీ, మండల యూత్ ఇంచార్జ్ కంది కృష్ణచైతన్య, మండల నాయకులు తుటి శ్రీను, మాజీ సర్పంచ్లు కుండే మల్లయ్య, అనుముల కుమారస్వామి, మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ గఫార్, కుసుమా నరేందర్, కందకట్ల సాంబయ్య, కొండవీటి ప్రదీప్ కుమార్, సొసైటీ డైరెక్టర్లు మహేందర్ రెడ్డి, భానోత్ హరినాయక్, విజయరామరాజు, నామిడ్ల సురేష్, మూడు రమేష్, సాధు నర్సింగరావు, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళినాయక్, కందికొండ విజయ్, ములుక సాంబయ్య కవి, బుర్ర సుదర్శన్, గుర్రం రవి, దేవ్ సింగ్, భూక్య శ్రీను, బోడ రవినాయక్, మంద చిన్ను, రమేష్, జంగిలి కిరణ్ సతీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెయిట్ ప్లీజ్!





- 5న విచారణకు హాజరు కాలేనని కాళేశ్వరం కమిషన్ కు కేసీఆర్ సమాచారం
- 11నకు మార్చాలని వినతి
- అంగీకరించిన కమిషన్
- వ్యూహాత్మక ఎత్తుగడా?
- 6న ఈటల, 9న హరీశ్ హాజరు

**కలంజ్యోతి, హైదరాబాద్ :** నోటీసుల్లో పేర్కొన్న విధంగా ఈ నెల 5న తాను విచారణకు రాలేనని, 11న వస్తానని 'కాళేశ్వరం' కమిషన్ కు కేసీఆర్ సమాచారం అందించారు. కేసీఆర్ వినతికి కమిషన్ సైతం ఓకే చెప్పింది. ఈ నెల 6న ఈటల రాజేందర్, 9న హరీష్‌రావు విచారణ ఆధారంగా కేసీఆర్ తదుపరి నిర్ణయం ఉంటుందని తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్ విచారణకు సంబంధించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 5న విచారణకు రావాలని ఇప్పటికే కమిషన్ కేసీఆర్ కు నోటీసులు ఇచ్చింది. అయితే.. ఆ రోజు తాను రాలేనని కేసీఆర్ కమిషన్ కు సమాచారం అందించినట్లు తెలుస్తోంది. ఈ నెల 11న వస్తానని ఆయన చెప్పినట్లు సమాచారం. అయితే.. కేసీఆర్ వినతిపై కమిషన్ సైతం సానుకూలంగా స్పందించింది. కేసీఆర్ కోరినట్లుగా ఈ నెల 11న విచారణకు రావాలని తెలిపినట్లు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.

**6న ఈటల, 9న హరీష్ రావు విచారణ..**

కేసీఆర్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్ ను ఈ నెల 6న విచారణకు రావాలని కమిషన్ ఆదేశించింది. ఆ వెంటనే 9న హరీశ్ కు పిలుపునందించింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ వ్యూహాత్మకంగా విచారణ తేదీని మార్చాలని కోరినట్లు తెలుస్తోంది. ఈటల, హరీష్ రావులను కమిటీ విచారించిన తీరు.. పరిణామాల ఆధారంగా కేసీఆర్ విచారణకు వెళ్లే అవకాశం ఉందని సమాచారం. అప్పటి పరిస్థితుల ఆధారంగా కేసీఆర్ విచారణకు గైర్హాజరయ్యే ఛాన్స్ కూడా ఉందని ప్రచారం సాగుతుంది. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లో ఇటీవలే హరీష్ రావు కేసీఆర్ ను తరచుగా కలుస్తున్నారు. తాజా రాజకీయ పరిణామాలతో పాటు కాళేశ్వరం కమిషన్ నోటీసులపైనే వీరు ప్రధానంగా చర్చ సాగుతోంది. బీఆర్ఎస్ తొలి దఫా ప్రభుత్వంలో కేసీఆర్ సీఎంగా, హరీష్ రావు నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నారు. ఆ సమయంలో ఈటల రాజేందర్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో కాళేశ్వరం డిజైన్ల ఖరారు, టెండర్లు, నిధుల విడుదల తదితర అంశాలపై విచారించేందుకు ఈ ముగ్గురికి నోటీసులు ఇచ్చింది కమిషన్.

**వ్యూహాత్మక ఎత్తుగడా?**

మాజీ సీఎం కేసీఆర్ వ్యూహాత్మక ఎత్తుగడ వేసినట్టు తెలుస్తున్నది. హరీశ్, ఈటలకు సంధించిన ప్రశ్నల ఆధారంగా వ్యూహాత్మకంగా వ్యవహరించి కమిషన్ ను తప్పుదారి పట్టించాలనే ఉద్దేశంతో వాయిదా వేసినట్టు నిపుణులు అంచనా వేస్తున్నారు. కమిషన్ నుంచి ఎటువంటి ప్రశ్నలు ఎదురు కావచ్చనే అంచనా దొరుకుతుందని, దాని ఆధారంగా కమిషన్ కు సమాధానాలు చెప్పవచ్చని దాంతో కేసును బలహీన పర్చవచ్చని తెలుస్తున్నది. దాన్నే మాస్టర్ స్ట్రాటజీగా అనుసరిస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. మరీ ప్రశ్నల స్థితి క్లిష్టంగా ఉంటే.. విచారణకు గైర్హాజరు అయితే ఎలా ఉంటుందనే దానిపై సమాలోచనలు చేస్తున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## సోనియమ్మ చిత్రపటానికి క్షీరాభిషేకం..

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** చెన్నారావుపేట మండల కేంద్రం కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ మండల అద్యక్షులు భూక్య గోపాల్ నాయక్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. 60 ఏండ్ల కల సాకారం చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని



సిద్ధించిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిదని తల్లి సోనియాగాంధీదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమర వీరుల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా ఉందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ వీరారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూధన్ రెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దేన రమేష్, తప్పేట రమేష్, మాజీ సర్పంచ్ భద్రునాయక్, మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని రమేష్, భాస్కర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్, బండి పద్మ, రమ బాయ్, భాస్కర్, బండి హరీష్, రూపిక శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**కలంజ్యోతి,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ వార్డ్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్ మరియు ముఖ్య నాయకులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ జెండాను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఆవరణలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ చైర్మెన్ అరేఖపూడి గాంధీ ఆధ్వర్యంలో తదితర కార్పొరేటర్లతో ముఖ్య నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. శేరిలింగంపల్లి డివిజన్ లోని సురభి కాలనీలోని రాగం సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించినటువంటి ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో, ఆరంభ టౌన్షిప్ అసోసియేషన్ వారి ఆహ్వానానికి ఆరంభ టౌన్షిప్ లో జాతీయ పతాకాన్ని కార్పొరేటర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర సాధనకోసం భావజాలవ్యాప్తి సాగించి తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను సకలజనులకు బోధించి., పోరాటంలో సబ్బండ వర్గాలను సమీకరించి అనేక వ్యూహాలను ఎత్తుగడలను అమలుపరిచి కేంద్రాన్ని కదిలించి, తెలంగాణకు సానుకూలంగా దేశంలోని మెజారిటీ రాజకీయ పార్టీలను ఒప్పించి, తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన చారిత్రక సందర్భాలని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, కొండల్ రెడ్డి, కే రాంచందర్, ప్రొఫెసర్ పసునూరి రవీందర్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బసవయ్య, పిల్లి యాదగిరి, షఫీ, సుధాకర్ రెడ్డి, రవీందర్, కుటుంబ రావు, మాధవ హిల్స్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరావు, మల్లేష్ యాదవ్, నర్సింహా, ముసలయ్య, రవి, దస్తగిరి, సుగుణరావు, దానయ్య, అజాజ్, రజాక్, అక్బర్, సతీష్, వెంకటేష్, ఖాజా, ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు ఆశ్రఫ్, మౌనిక, వనిత, విజయ, మాధవి, పూజిత, మల్లికాంబ, మహేశ్వరి, ఆరంభ టౌన్షిప్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, అడ్వైసర్ కాంచన, ఈసీ మెంబర్లు ప్రసాద్, రాజ్ కుమార్, హైమ, కృష్ణ శ్రీనివాస్, మాధవ్, సరస్వతి, సత్యనారాయణ, శ్రీనివాస్, కుమార స్వామి, మహిళా నాయకురాళ్లు చంద్రకళ, సుజాత, కనకలక్ష్మి, ముంతాజ్ బేగం, లక్ష్మి, కుమారి, జయమ్మ, సుధారాణి, సబియా, తదితరులు పాల్గొన్నారు.



Cinema
# కలంజ్యోతి
మంగళవారం 03.06.2025



## అవసరాలకు తగ్గట్టు మారాలి

నటి విద్యా బాలన్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 22 సంవత్సరాలు అయినా.. ఇప్పటికీ తనదైన అభినయంతో వరుస సినిమాలు చేస్తోంది. హిందీతో పాటు బెంగాళీ, మలయాళం, తమిళ భాషల్లోనూ తన ప్రతిభను చాటిన ఆమె.. 2019లో తెలుగు సినీరంగంలోకి 'ఎన్టీఆర్: కథానాయకుడు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం సుధీర్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'జటాధర' అనే సినిమాలో ఓ ముఖ్యపాత్రలో కనిపించనున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్‌తో ఓ చిత్రంలో నటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. కెరీర్ పరంగా బిజీగా ఉండే విద్యా బాలన్ తన అభిప్రాయాలను కూడా నిర్భయంగా వ్యక్తపరుస్తూ వస్తుంది. ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. సినీ పరిశ్రమలో మార్పులు అనివార్యమని, కాలానుగుణంగా నటీనటులూ మారాలని ఆమె సూచించారు. ముఖ్యంగా హీరోయిన్లు అవకాశాలను బట్టి తమను తాము కొత్తగా ఆవిష్కరించుకుంటూ ఉండాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పుడే వారు దీర్ఘకాలం పరిశ్రమలో కొనసాగగలరని.. లేకపోతే అభిమానులకు దూరవుతారని.. ఫేడవుట్ అవుతారని స్పష్టం చేశారు. సినిమాలు తన జీవితంలో కీలకపాత్ర పోషించాయన్నారు. అవే తనను పూర్తిగా మార్చేశాయని వెల్లడించారు. పెళ్లి తర్వాత కూడా సినిమాలలో కొనసాగడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు.